నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 19 సెప్టెంబరు 2024 పేజీలు 8

# ఆన్‌లైన్ మోసానికి ఉపాధ్యాయుడు బలి



ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ఆన్‌లైన్‌లో డబ్బులు పెడితే అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మి చివరకు మోసపోయి ప్రాణాలు తీసుకున్నాడు ఓ ఉపాధ్యాయుడు. మంగళవారం సాయంత్రం తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉసురుతీసుకున్నాడు. అందరితో కలుస్తూ సరాదాగా ఉండే వ్యక్తి ఒక్కసారిగా ఆత్మహత్యకు పాల్పడడంతో పట్టణంలోని సలీంనగర్ ప్రాంతంలో విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలోని సలీంనగర్‌లో నివాసం ఉండే సయ్యద్ ఖలీల్ అవుకు మండలం సంగపట్నంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఇటీవలే ఇళ్లు కట్టుకుని భార్యపిల్లలతో నివశిస్తున్నాడు. ఖలీల్‌కు నలుగురు సంతానం. అయితే గత కొన్ని రోజుల నుంచి ఆన్‌లైన్‌లో టైటాన్ ఎఫ్ఎక్స్ అనే సంస్థలో అధిక

మిగతా 2లో

నగరపాలక సంస్థ నూతన కమీషనర్‌గా

# ఎస్.రవీంద్రబాబు బాధ్యతలు

- నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరణ



నగరపాలక సంస్థ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్.రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్‌గా బుధవారం ఎస్.రవికుమార్ మూడోసారి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ కర్నూలులో నగర ప్రజలకు సేవలు చేసే భాగ్యం లభించినందుకు ఆనంగా ఉందన్నా రు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి మొదటి ప్రాధాన్యత క్రమంగా చేస్తానన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగు ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. అధికారులకు బదిలీలు సర్వసా ధారణమన్నారు. నగరంలో మిగిలిపోయిన పనులన్నింటి పై శ్రద్ధవహిస్తానన్నారు. కర్నూలు నగరానికి ప్రధానంగా తాగునీటి సరఫరా కోసం రిజర్వాయర్ కెపాసిటీలను అధ్యయనం చేసి ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. శానిటేషన్లో ప్రధా నంగా పట్టి పీడించే సమస్య ప్లాస్టిక్ వాడకం అని, దానిని నివారించేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై ప్రత్యేక చూపాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మగాంధీ స్వాతంత్ర సాధన కన్నా పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఆన్లైన్ ఇసుక రవాణాకు అంతా సిద్ధం..

విినియోగదారులకు ఆన్లైన్లో ఇసుకను పారదర్శకంగా అందించేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు. ఇసుక కోసము వినియోగదారులు ఎవరిపై ఆధారపడకుండా ఆన్లైన్లో నమోదు చేసుకుంటే ఇంటి వద్దకే ఇసుకను సరఫరా చేసేలా విధి విధానాలు రూపొందిం చారు. వాస్తవంగా ఈ నెల 11 నుంచే ఆన్లైన్ బుకింగ్ సేవలు అమల్లోకి రావాల్సి ఉండగా.. కొన్ని అనివార్య కారణాల వల్ల నేటి నుండి అమలు కానుందని అధికారులు తెలిపారు.

- ఒప్పందం మేరకు రవాణా ఛార్జీలు.. గనులు, భూగర్భ శాఖ డిడి .రాజశేఖర్
- ఓ ట్రాక్టర్లో 4.50 టన్నుల ఇసుక తరలించేందుకు అవకాశం
- 4.50 టన్నుల ఇసుక ఖరీదు రూ.1,467లు.. రవాణా ఛార్జీలు రూ.2,477.25లు..
- మొత్తం ట్రాక్టర్ ఇసుక ధర రూ. 3,944.25
- 10 టన్నుల టిప్పరు ఇసుక రూ. 3,260 రవాణా ఛార్జీలు రూ.6,650
- మొత్తం10 టన్నుల టిప్పరు ఇసుక ధర రూ.9,910

**కర్నూలు ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్ :** రీచులు ఎక్కడెక్కడ ఉన్నాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో ఇసుక తవ్వకాలు కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని సి.బెళగల్, కొత్తకోట, కె.సింగవరం, పలొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె గ్రామాల పరిధిలో ఐదు రీచ్లు (డీసిల్టింగ్ పాయింట్లు) ఉన్నాయి. అందులో కొత్తకోట, జి.సింగవరం, ఈర్లదిన్నెలో తవ్వకాలు జరుగుతున్నట్లు జిల్లా భూగర్భ గనుల శాఖ డిడి రాజశేఖర్ వెల్లడించారు. **ఎలా నమోదు చేసుకోవాలి :** ఉచిత ఇసుక కోసం వినియోగదారులు

మిగతా 2లో



అప్పుల బాధలు తాళలేక

# రైతు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రైతు మూల రమణయ్య

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వేంపెంట గ్రామానికి చెందిన రైతు మూల రమణయ్య(75) నిప్పుల వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు..పాములపాడు మండల పరిధిలోని

మిగతా 2లో

ఇన్నోవా కారు బోల్తా..

# పదిమందికి రక్తగాయాలు..

- డోన్ పట్టణానికి చెందిన వాసులు..
- క్షతగాత్రులను వెల్దుర్తి సిహెచ్‌సి ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు..
- ఇరువురి పరిస్థితి విషమం.. కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలింపు..





2లో

# కార్మికుల సంక్షేమమే ప్రధాన అజెండా

- తొమ్మిది తీర్మానాలకు నగరపాలక స్థాయి సంఘం ఆమోద ముద్ర
- రూ.1.76 కోట్ల నిధుల ఖర్చులకు పచ్చజెండా
- కార్పొరేటర్లకు ,ఉద్యోగులకు ,కార్మికులకు జీవిత భీమా



2లో

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య

గురువారం | 19 సెప్టెంబరు 2024

# కార్మికుల సంక్షేమమే ప్రధాన అజెండా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**

నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే ప్రధాన అజెండాగా నగర పాలక స్థాయి సంఘం సమావేశం జరిగింది. నగర మేయర్ బి.వై.రామయ్య అధ్యక్షతన బుధవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన స్థాయి సంఘం సమావేశానికి కమిషనర్ పివి.రామలింగేశ్వర్, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఆమోదించిన 9లో 5తీర్మానాలు కార్మికులకు సంబంధించనవే కావడం విశేషం. సాధారణ నిధుల నుంచి రూ.1,67,18,000ల నిధుల వినియోగానికి స్థాయి సంఘం ఆమోద ముద్ర వేసింది. నగర పాలక కార్పొరేట్లకు, అధికారులకు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బందికి, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షలు బీమా వర్తించేలా రూ.520లతో జీవిత బీమా చేయడం, రూ.45.50లక్షలతో కార్మికులకు దుస్తులు, టవల్స్, చెప్పులు, నూనె, సబ్బులు సరఫార చేయడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కింగ్‌మార్కెట్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు లీజు కాలం ముగిసిన షాపు, ఖాళీ అయిన మరో షాపుకు బహిరంగ వేలం పాట నిర్వహణ, క్లాప్ ఆటో డ్రైవర్లకు 4నెలల వేతనాలు చెల్లింపు, ముఖ్యకూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎం.విక్రమసింహారెడ్డి, యూనుస్‌బాష, క్రాంతికుమార్, జుబేర్, మిద్దెచిట్టెమ్మ, ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ వేణుగోపాల్, ఎంఈలు షాకీర్, శేషసాయి, ఆర్‌వోలలు జునైద్, టీపీఆర్‌వో వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చుండిప్రసాద్, సూపరింటెండెంట్ మంజూరుబాష, సీనియర్ అసిస్టెంట్, డీఈ, ఏఈ పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తాళలేక రైతు ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

వేంపెంట గ్రామానికి చెందిన రైతు రైతు మూల రమణయ్య గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత పొలం నాలుగు ఎకరాలు మరియు కౌలుకు మరో ఆరు ఎకరాలు తీసుకొని మొత్తం పది ఎకరాల్లో మొక్కజొన్న మిరప పంటలు సాగు చేశాడని వరుసగా వర్షాలు లేకపోవడం దిగుబడులు సరిగ్గా లేక మరియు దిగుబడులు వచ్చిన గిట్టుబాటు ధరలు లేక తీవ్ర అప్పుల పాలు కావడంతో దాదాపు రూ.20 లక్షల మేర అప్పులు చేసి అప్పులు తీర్చ లేనని మనస్థాపానికి గురి అయ్యి గ్రామ సమీపంలోని నిప్పుల వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు గాలించ డంతో బండి ఆత్మకూరు సమీపంలోని కుందూ నదిలో బుధవారం శివమై కనిపించాడని, విషయాన్ని కుటుంబ సభ్యులు బండి ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని కుటుంబ సబ్యులు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై జగన్మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీంచి పంచనామాకు తరలించినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపా రు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు లెనిన్‌బాబు, జయ శేఖర్ ఫిర్యాదు మేరకుఎస్సై కేసు నమోదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బంగారు పథకం సాధించిన హాజి

**బి.సి ఇందిరమ్మ సహాయం మరువలేనిది**




విజేతకు బంగారు పతకాన్ని అందిస్తున్న దృశ్యం (ఫైల్)

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నంద్యాల పట్టణానికి చెందిన హాజి అనే యువకుడు గత మూడు సంవత్సరాల నుండి నంద్యాల పట్టణంలో జిమ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 4 వరకు సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ క్రీడల్లో ఇండియా , నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. నంద్యాల వాసి షేక్ హాజివలి ఇండియాలోని ఆంధ్రప్రదేశ్ తరపున వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్కడికి చేరుకొనే ఖర్చులకు తన దగ్గర లేనందున బనగానపల్లె పట్టణంలోని జియా అబ్బాస్ అనే స్నేహితుడి తరపున రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మను కలిసి తాను నేపాల్‌లో జరిగే క్రీడల్లో పాల్గొనడం జరుగుతుందని కావున తనకు సహాయం కావాలని కోరగా తక్షణమే సహాయం చేసిన బి.సి ఇందిరమ్మకు ఎంతో రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. అతను 65కేజీల విభాగంలో మొత్తం 380కేజీలు లిప్టు చేసి బంగారు పతకం సాధించగా 65కేజీల బాడీ బిల్డింగ్ విభాగంలో స్ట్రాంగ్‌మెన్ 2024 నేపాల్ టైటిల్‌గా నిలిచి బంగారు పథకం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే బాష, తాహీర్, అస్లాం పాల్గొన్నారు.

# బ్యాంకర్లు సహకరించాలి: జేసీ బి.నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు సహకరించాలని సంబంధిత బ్యాంక్ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల స్క్రూటీని కార్యక్రమాన్ని జేసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకర్ల నుంచి దరఖాస్తుదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. ఎల్‌డీఎంను సమన్వయం చేసుకొని యూనిట్‌ల స్థాపనకు తగు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రామచంద్రరావు, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కో-ఆర్డినేటర్ దిలీప్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసానికి ఉపాధ్యాయుడు బలి

(మొదటి పేజి తరువాయి)

లాభాలు వస్తున్నాయనే ప్రకటనను చూసి తనవద్ద ఉన్న డబ్బుతో పాటు మరికొంత అప్పు చేసి రూ.7లక్షలను పెట్టుబడిగా పెట్టాడు. విశాల్, వైభవ్ అనే వ్యక్తులు తరుచూ ఫోన్‌లో మాట్లాడుతూ మరింత పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపారు. ఈనేపథ్యంలో తనకు వచ్చిన లాభం చాలని తనడబ్బును తనకు తిరిగి ఇవ్వాలని ఖలీల్ కొన్ని రోజులుగా సదరు వ్యక్తులను ఫోన్‌లో అడుగుతున్నాడు. అయితే సంస్థపై ఐటి దాడులు చేస్తుందని ఈవిషయంపై తమ చార్టెడ్ అకౌంట్ అయిన అవినాశ్‌తో మాట్లాడాలని సూచించారు. మరింత మొత్తాన్ని పెట్టుబడిగా పెడితే ఒకటేసారి పూర్తి మొత్తంలో నగదును తీసుకోవచ్చనే అవినాశ్ సూచన మేరకు తనకున్న స్థలాన్ని తాకట్టుపెట్టి మరో రూ.3లక్షలను అకౌంట్ ద్వారా మోసగాళ్ళకు పంపించాడు. ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులైన విశాల్, వైభవ్, అవినాశ్‌లతో తరచూ మాట్లాడే ఖలీల్ తాను మోసపోయానని గ్రహించాడు. అంతేగాక ప్రతిరోజు ఫోన్‌చేసి డబ్బులు పంపించాలని లేకుంటే ఐటి నోటీసులు పంపిస్తామని మోసగాళ్లు బెదిరించడంతో ఒక్కసారిగా ఖలీల్ మానసికంగా కుంగిపోయాడు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో దాదాపు 6నిమిషాల సెల్ఫీ వీడియో తీసుకుని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. వీడియోలో మాట్లాడుతూ డోన్, తాడిపత్రిలో తనపేరు మీద ఉన్న స్థలాలను అమ్మి అప్పుదారులకు చెల్లించాలని మిత్రులను కోరాడు. అలాగే తన వద్ద ఉన్న ల్యాప్‌టాప్‌ను అమ్మగా వచ్చిన డబ్బును మిత్రుని కుమార్తె పెళ్లికి ఇవ్వాలని కోరాడు. దాంతో పాటు తాను మోసపోయిన వివరాలను, అప్పు ఇచ్చిన వారి వివరాలను లేఖలో పొందుపరిచారు. అందరూ తనను క్షమించాలని కోరుతూ ప్రాణాలు తీసుకున్నాడు. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసుకోగా అప్పటికే ఖలీల్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న నంద్యాల టూటౌన్ సీఐ ఇస్మాయిల్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆన్లైన్ ఇసుక రవాణాకు అంతా సిద్ధం..

(మొదటి పేజి తరువాయి)

ముందుగా ఏపీ శాండ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సచివాలయాలకు వెళ్లి కూడా సిబ్బంది సహాయంతో పూర్తి చేసుకోవచ్చు. ఆధార్, పాస్పోర్టు, పని వివరాలతో పాటు సరఫరాకు ఎవరు అనుమతిచ్చారో సంబంధిత పేపర్ను అప్లోడ్ చేయాలి. ఎక్కడి నుంచి ఎక్కడకు.. ఎంత మేర అవసరమో తెలియజేయాలి. యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా రవాణాకయ్యే ఖర్చును చెల్లించాలి. వెంటనే బిల్లు వస్తుంది. వాహనదారుడి ఫోన్ నంబరుకు సమాచారం వెళుతుంది. దాని ఆధారంగా నిల్వ కేంద్రం లేదా రీచ్ వద్ద లోడింగ్ చేస్తారు. అనంతరం నేరుగా ఎంపిక చేసిన స్థలానికి ఇసుకను చేరుస్తారు. రవాణాకు ప్రభుత్వ నిర్ణయిత రవాణా చార్జీలు ఇలా ఉండనున్నాయి. ఉచిత ఇసుక పాలసీ విధానంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక సరఫరాకు రవాణా ఛార్జీలను ఒకే విధంగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం టన్ను ఇసుక తవ్వకాలు, నిల్వ, జిఎస్టి చెల్లింపుకు ప్రభుత్వం రూ.326 చొప్పున నిర్ణయించింది. అంటే ఓ ట్రాక్టర్లో 4.50 టన్నుల ఇసుక తరలించేందుకు అవకాశం ఉంది. అంటే వీటి ఖరీదు రూ.1,467 కాగా ఇసుక నిల్వ కేంద్రంనుంచి కర్నూలు నగరంలోకి 45కిలోమీటర్లకు ట్రాక్టర్ రవాణా ఛార్జీ 2,477.25గా నిర్ణయించారు. అంటే ఇసుక, ట్రాక్టర్ రవాణా ఛార్జీలు కలిపి 4.50 టన్నుల ఇసుక వినియోగదారుడికి రూ.3,944.25 ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఇదే 10 టన్నుల టిప్పర్కు 80. కి.మీ. వరకు కొత్తగా నిర్ణయించిన ధరల ప్రకారం రవాణా ఛార్జీలు రూ.6,650.. 10 టన్నుల ఇసుకకు రూ.3,260 కలిపి మొత్తం రూ.9,910కు ఇసుకకు చెల్లిస్తే సరిపోతుంది.

# ఇన్నోవా కారు బోల్తా..పదిమందికి రక్తగాయాలు..

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మదర్ పురం మదరిసా సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం ఇన్నోవా కారు బోల్తా పడిన ప్రమాదంలో పదిమందికి పైగా రక్త గాయాలతో గాయపడ్డారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ కు మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా,డోన్ పట్టణంలోని తారకరామ నగర్ కాలనీకి చెందిన మంగలి పరమేష్ అతని కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి క్రిష్ణగిరి మండలం, పుట్లూరు శ్రీ మాత మారెమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఇన్నోవా కార్లో వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి యొక్క మొక్కులను తీర్చుకొని వెల్దుర్తి మీదుగా డోన్ పట్టణానికి తిరుగు ప్రయాణమయ్యారు. వేగంతో ఫ్లైఓవర్ దాటుతుండగా కారు బోల్తా పడి డివైడర్ను ఢీకొని కారు టైరు పగిలింది. బోల్తా పడిన కారు రహదారిపై వెళుతున్న బైకును ఢీ కొట్టుకుంటూ పల్టీలు పల్టీలు కొట్టుకుంటూ ఎడమవైపు ఉన్న సర్వీస్ రోడ్డుపై బోల్తాపడింది. కొంతమంది వాహనదారులు అటుగా వెళుతున్న వారు ఇన్నోవా కారులో ఇరుక్కుపోయిన వారిని అతి కష్టం మీద బయటకు తీశారు. చిన్నపిల్లలకు పెద్దలకు తీవ్ర గాయాలు కావడంతో మహిళలు ఏడ్చుకుంటూ బయటపడ్డారు. హైవే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని హైవే అంబులెన్స్, క్రిష్ణగిరి 108 అంబులెన్స్ లో క్షతగాత్రులను వెల్దుర్తి కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లకు మెరుగైన వైద్యం కోసం తరలించారు. గాయపడ్డ వారిలో మంగలి రాఘవేంద్ర ,మంగలి వెంకటేశ్వరమ్మ, మంగళి పరమేష్, మంగలి పార్వతమ్మ ,మంగలి మౌనిక, మంగలి మోక్షిత్, మంగలి జ్యోతి, మంగలి రామలింగం, మరియు కొంతమంది ఉన్నారు.

# వరద బాధితులకు ఇక్రా స్కూల్ చేయూత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాధితుల చేయూతకై రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలు మేరకు నంద్యాల పట్టణంలోని ఎందరో చేయూతను అందించడం చాలా సంతోషంగా ఉందని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. బుధవారం ఇక్రా పాఠశాల కరస్పాండెంట్ అశ్వక్ అహమ్మద్ రూ. 27 వేలను ఎన్ఎండి ఫిరోజ్‌కు అందించారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఇక్రా స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు కలెక్ట్ చేసిన నగదును చెక్కు రూపంలో అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఎన్ఎండి ఫిరోజ్ అభినందించారు. ప్రతి ఒక్కరు స్పందించి బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.




# ఆన్‌లైన్ మోసాలకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీలు, మత్తు పదార్థాలతో ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు ఆన్‌లైన్ మోసాలు, మత్తు పదార్థాలతో యువత బలవుతున్నారన్నారు. ఆన్‌లైన్ మోసాలపై పోలీసు వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోక పోవడంతో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆన్‌లైన్ మోసాలతో ఖలీల్ అనే ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకోవడం, అధిక వడ్డీలతో మున్సిపల్ కార్మికుడు, దొంగతనం నేరంతో అబ్దుల్‌సలాం కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పోలీసులు కఠిన చర్యలు తీసుకొని అరికట్టే దిశగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గిరిజనుడు మృతి



మృతి చెందిన గిరిజనుడు కి నివాళులు అర్పిస్తున్న ఐటీడీఏ అధికారులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలోని నారపురెడ్డి కుంట చెంచు గూడెంలో అనారోగ్యంతో మండ్ల బయ్యన్న మృతి చెందినట్లు ఐటీడీఏ ఏపిఓ నాగార్జున తెలిపారు.చెంచు గిరిజనుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సురేష్ కుమార్ తమ సిబ్బందిని చెంచు గూడెం కి పంపించి బాధిత కుటుంబాలను పరామర్శించేలా చర్యలు తీసుకున్నారు.బుధవారం ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్,ఐటీడీఏ ఏపీఓ నాగార్జున వెంటనే వెళ్ళి మృతి చెందిన బయ్యన్న మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారికి కుటుంబాన్ని పరామర్శించి ,కుటుంబం ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఐ వారి ఆదేశాల ప్రకారం మట్టి ఖర్చులకు రూ 5000 బాధిత కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

# సిపిఐ సీనియర్ నాయకులు కాకా చిన్న రామకృష్ణ మృతి

## సోదరుని మృతి తీరని లోటన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



కాకా చిన్న రామకృష్ణ (పాతచిత్రం)

**ఆలూరు,మేజర్ న్యూస్ ..** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సోదరుడు ఆలూరు నియోజకవర్గ సిపిఐ సీనియర్ నాయకులు కాకా చిన్న రామకృష్ణ అనారోగ్యంతో బుధవారం తన నివాసంలో మృతి చెందారు. తన అన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అడుగుజాడల్లో నడుస్తూ ఆలూరు నియోజకవర్గంలో సిపిఐ పార్టీ అభివృద్ధికి చాలా కృషి చేశారన్నారు.నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గా జిల్లా సీపీఐ నాయకులుగా పార్టీకి సేవలందించిన చిన్న రామకృష్ణ ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు. సోదరుడు చిన్న రామకృష్ణ మృతి పార్టీకి,తనకు తీరని లోటని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు.సోదరుడి మృత దేహానికి నివాళులు అర్పించారు. మృతి చెందిన చిన్న రామకృష్ణ మృతదేహాన్ని చూడడానికి గ్రామ ప్రజలు,మిత్రులు భారీగా తరలి వచ్చారు.గ్రామంలో ఉన్న టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ రంగస్వామి, అశోక్ యాదవ్,రాంనాథ్ యాదవ్, సర్పంచ్ మోహన్ రాజ్,మోకా మల్లయ్య, శీనప్ప,అంజినయ్య, లింగన్న,ఎంపిటిసి బంగారు పటేల్ యాదవ్,వైసిపి నాయకులు చిన్న ఈరన్న,వైస్ ఎంపీపీ శ్రీరాములు,వార్డు మెంబర్ జలందర్,ఉసేన్, సోదరుడు భుపేష్,బ్రహ్మ, చంద్రకాంత్ రెడ్డి,రంగన్న,చంద్ర, బంగారి రామకృష్ణ, భాస్కర్ ,కంది శీను,వెంకటేష్ లు మృతదేహానికి పూలమాల వేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిన్నకడుబూరులో భార్యపై భర్త దాడి

- బాధితురాలు అన్నదమ్ములపై భర్త లింగమూర్తి అన్నదమ్ములు కొడవళ్ళతో దాడి
- దాడికి పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్నకడుబూరు గ్రామానికి చెందిన హైమావతి పై భర్త లింగమూర్తి మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో దాడి చేసి గాయపరచడం జరిగిందని ఎస్ఐ నిరంజన్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు.

బాధితురాలైన హైమావతి తన భర్త లింగమూర్తి తనపై దాడి చేసిన విషయాన్ని తన తండ్రి అయిన దశరథరామిరెడ్డికి. అన్నదమ్ములైన హనుమంత రెడ్డి. రామిరెడ్డికి చెప్పడంతో వెంటనే వారు హైమావతి భర్త లింగమూర్తి ఇంటికి వెళ్లి మాచెల్లెలిని ఎందుకు కొట్టినావని లింగమూర్తిని నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న లింగమూర్తి అన్నదమ్ములైన రామిరెడ్డి. రామలింగారెడ్డి. లక్ష్మిరెడ్డి. హనుమంత రెడ్డిలు కలిసి వేటకొడవళ్ళుతోను కాళ్లు చేతులతో బాధితురాలి అన్నదమ్ములపై పిడిగుద్దులుతో దాడి చేశారని హైమావతి తండ్రి దశరథరామిరెడ్డి పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

# స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతాహీ సేవ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలన్ని నిర్వహించడం జరుగుతుంది. మెరుగైన పారిశుధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయన్న మహాత్మాగాంధీ నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మహాత్ముని జయంతి వేడుకలు సందర్భంగా ప్రతి గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛతా భారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ భారత్ ప్రారంభించి 10సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్ దీవస్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే దొర్నిపాడు మండల పరిధిలోని డబ్ల్యు కొత్తపల్లె, డబ్ల్యు గోవిందిన్నె, బుర్రారెడ్డిపల్లె గ్రామాలలో బుధవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి గోవింద నాయక్ , తహశీల్దార్ సుభద్ర, ఇంచార్జి ఎంపిడివొ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధాన కూడళ్లు, ప్రజా ప్రయోగ స్థలాలు పంచాయితీ భవనాలు, అంగన్‌వాడి కేంద్రాలను చెత్తా మురుగు నీరును తొలగిస్తారు. స్వచ్ఛంద సంస్థ యువజన సంఘాలు ప్రజలందరి సహకారంతో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడంతో స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకొని మానవహారంగా ఏర్పడి



పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రతిజ్ఞ చేయించారు. బహిరంగ ప్రదేశాలు, రోడ్లు, కాల్వలు శుభ్రం చేయడం జరిగింది. అలాగే ఇంటింటికి తిరిగి ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కలిగించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి లేదా నిర్మూలించాలనే సంకల్పం ప్రజల్లో తీసుకొని రావడానికి అనేక పలు అంశాలతో మండలంలోని గ్రామాలలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 17 నుండి 1వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద నాయక్ ( డి.ఎ.హెచ్.ఒ ), తహశీల్దార్ సుభద్ర, ఇంచార్జి ఎంపిడివొ శ్రీనివాసులు, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామి పథకం సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్



కర్ణాటక మద్యంతో పోలీసులు

## కర్ణాటక మద్యం పట్టివేత

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అగసనూరు గ్రామానికి చెందిన వ్యక్తులు ఆర్టియస్ ఆనకట్ట దగ్గర అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు యస్ఐ చంద్రమోహన్ తెలిపారు. సిఐ ఆదేశాల మేరకు గోవిందరాజులు, బారికి నర్సప్ప, హరిజన సుందర్‌రాజ్, హరిజన సిద్దప్ప అనే నలుగురు 16బాక్సులు ఒసి 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో 1536, 90ఎంఎల్ కర్ణాటక మద్యంను స్వాదీనం చేసుకొని గోవిందరాజులు, బారికి నర్సప్ప, హరిజన సుందర్‌రాజ్, హరిజన సిద్దప్ప అనే నలుగురిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏయస్ఐ నాగరాజు, హెడ్‌కానిస్టేబుళ్ళు ప్రభాకర్, కానిస్టేబుల్ తిప్పన్న, రాణాప్రతాప్ పాల్గొన్నారు.

## వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్య



పరమటూరు దగ్గర వాగులో రమణయ్య మృతదేహం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య కారణాలతో నిప్పుల వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన రమణయ్య(75) మృతదేహాన్ని పరమటూరు దగ్గర గుర్తించామని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు వేంపెంట గ్రామానికి చెందిన రమణయ్య మంగళవారం నిప్పుల వాగులో దూకి ఆత్మహత్యకు యత్నించాడని,బుధవారం పరమటూరు గ్రామం దగ్గర వాగులో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు.రమణయ్య మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రమణయ్య కొడుకు లెనిన్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## ఫ్యాన్సీస్ స్టోర్‌లో చోరీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని ఇండోర్ స్టేడియం ఎదురుగా ఉన్న రామ్‌దేవ్ ఫ్యాన్సీస్ స్టోర్‌లో బుధవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. ఫ్యాన్సీస్ స్టోర్‌కు సంబంధించిన యజమాని ఉదయమే ఫ్యాన్సీస్ స్టోర్‌ను తెరచేందుకు షాప్ వద్ద చూడగా షాప్ తాళాలు పగిలిపోయి ఉండటం గమనించిన యజమాని చోరీ జరిగినట్లు గుర్తించారు. అందులోని రూ. 36 వేలు చోరీకి గురైనట్లు బాధితుడు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై మల్లిఖార్జునరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. కోవెలకుంట్లలో ఇటీవల కాలంలో వరుస చోరీలు జరుగుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కర్ణాటక మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు



మద్యంను ధ్వంసం చేయిస్తున్న డిఎస్పీ వెంకటరామయ్య

**హొళగుంద, మేజర్‌న్యూస్ః** పోలీసుల దాడులో పట్టు బడిన కర్ణాటక మధ్యాన్ని బుధవారం ధ్వంసం చేశారు. కర్నూల్ ఎస్పీ బిందుమాదవ్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పీ బి.వెంకటరామయ్య సమీక్షంలో ఎస్ఐ బాలనరసింహులు 15 కేసులోని 7305 కర్ణాటక మధ్యం 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు,1 కేసులోని సుమారు 5 లీటర్ల నాటు సారా మెత్తం సుమారు రూ. 3 లక్షల విలువ గల ప్రాపర్టీని ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యాక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 19 సెప్టెంబర్ 2024

# మున్సిపల్ కమీషనర్‌గా రమేష్‌బాబు


రమేష్ బాబు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా రమేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్ బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణనంలో పారిశుద్యం లేకుండా చూస్తానని, ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తు సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని అన్నారు. వీధి దీపాలు, పారిశుద్యం, డ్రైనేజి వ్యవస్త తదితరాలు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని అన్నారు. అధికారులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికుల సహకారంతో పట్టణాన్ని అత్యంత సుందరగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పట్టణ ప్రజల కోసం ప్రభుత్వంచే నియమింపబడ్డ ప్రజా సేవకుడినని, అంకిత భావంతో మెరుగైన సేవలందిస్తు ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# వైసీపీ నేత తల్లిని పరామర్శించిన శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కోతికొండ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి తల్లి జయమ్మను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ బుధవారం కర్నూలులో పరామర్శించారు. ఇటీవల జయమ్మకు కాలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీదేవమ్మ ఆసుపత్రికి వెళ్లి జయమ్మను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నటేకూరు, బస్తిపాడు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడే రోగాలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిందుభార్గవి, మాధవి, శ్రీ వెంకటేశ్వర, రాఘవేంద్ర, గ్రీన్‌అంబాసిడర్లు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడిని ఎమ్మెల్యే విరుపాక్షి పరామర్శ

**చిప్పగిరి,మేజర్ న్యూస్...** చిప్పగిరి మండలం ఏరూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మిలటరీ లింగన్న గత పది రోజులుగా పక్షవాతం తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఏరూరు లో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. గత ఎన్నికల్లో వైసిపి గెలుపుకు లింగన్న చాలా సహకరించారని తెలిపారు.అనంతరం వారికి తాను అండగా ఉంటానని భయపడవద్దని ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబులేసు,ఏరూరు సర్పంచ్ సేనాపతి,మాజీ ఎంపిటిసి మల్లికార్జున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


వైసిపి నాయకులు మిలటరీ లింగన్న ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

### విద్యార్థులు స్వచ్ఛందంగా

# పరిశుభ్రతలో పాల్గొనాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని డీఆర్వో పద్మజ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద ఆడిటోరియంలో స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్



స్వచ్ఛతా హి సేవ ర్యాలీని ప్రారంభిస్తున్న డీఆర్వో పద్మజ, డాక్టర్ రామకృష్ణారెడ్డి

ఆచార్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో పద్మజ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా



స్వచ్ఛతా హి సేవ సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో పద్మజ

పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. సాధ్యమైనంత ఎక్కువగా మొక్కలను నాటాలని వాతావరణంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛతపై పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు ఎక్కడబడితే అక్కడ తిని పడడం వంటి అలవాట్లు మానుకోవాలన్నారు. ఆరోగ్య భారత్ నిర్మించడంలో మనమందరం ఉండాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఆర్వో పద్మజను కళాశాల యాజమాన్యం మెమోంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, రమణమ్మ, హిమబిందు, కృష్ణవేణమ్మ, మహేష్ గుప్తా, మురళీధర్, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ కోసం

# మొక్కలు నాటిన అధికారులు


బండి ఆత్మకూరు లో మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ, అటవి సిబ్బంది

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు,బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝూ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ స్కూల్ నందు ఫారెస్ట్ సిబ్బంది, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, బండి ఆత్మకూరు సర్పంచ్ సంధ్య, హెడ్ మాస్టర్ , అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో కలిసి అందరు మొక్కలు నాటారు.అనంతరం ఫారెస్ట్ అధికారి తేజ మాట్లాడుతూ గాంధీ ఆశయాలను నెరవేర్చాలని ఉద్దేశ్యంతో స్వచ్ఛత మరియు పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను నిర్వహించి, మానవమనుగడ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. లింగాపురం, నారాయణపురం గ్రామాల్లోని జడ్పీహెచ్ స్కూల్ నందు మొక్కలు నాటి అడవుల్లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ ను వాడరాదని , ప్లాస్టిక్ రహిత వాతావరణము సాధించి, చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులతో ఎఫ్ బిఓ హైమావతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, నారాయణపురం, లింగాపురం జడ్పీహెచ్ స్కూల్ హెడ్మాస్టర్, అధ్యాపక సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది ఈ. తేజ, ఎఫ్.ఎస్.ఓ ఓంకారం సెక్షన్, వి.హైమావతి, ఎఫ్.బి.ఓ, ఓంకారం నార్త్ బీటు, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఆదుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బీసీలను ఆదుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలకవీటి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం బిక్యాంపులోని బీసీ భవన్‌లో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరికీ న్యాయం జరిగేటట్టుగా సుమారు రూ.200కోట్ల గ్రాంట్ చేయాలని సీఎంను కలిసి చర్చించినట్లు తెలిపారు. దీంతో సీఎం కర్నూలు జిల్లా బీసీ భవన్‌కు రూ.2కోట్ల నిధులను కేటాయించారన్నారు. దీంతో జిల్లాలోని బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షుడు మురళీమనోహర్, రాష్ట్ర నాయకులు రాంబాబు, విజయకుమార్, సత్రం రామక్రిష్ణుడు, శివరాజు, సుభాష్‌చంద్రబోస్, కృష్ణాజీరావు, వెంకటరాముడు, ఆలూరు రాముయాదవ్ పాల్గొన్నారు.


సీఎం చంద్రబాబునాయడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

# వరద బాధితులకు చెక్కు అందజేత

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో వచ్చిన బుడమేర వరద తాకిడికి నిరాశ్రయులైన వారికి తమవంతు సహాయంగా సర్వజ్ఞ పాఠశాల, సరస్వతీ విద్యామందిర్ కరస్పాండెంట్ నాగభూపాల్‌రెడ్డి రూ.50వేల చెక్కును రాష్ట్ర మంత్రి ఫరూక్ తనయుడు ఎన్ఎండి ఫిరోజ్‌కు అందజేశారు. బుధవారం వారు మాట్లాడుత ఏపీలో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని, చాలా మంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారి కోసం మావంతు సహాయం రూ.50వేలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ భాస్కర్, టౌన్ అధ్యక్షుడు మద్దిలేటి, అశ్వక్‌అహమ్మద్, దశరథరామిరెడ్డి, నెరవాటి రోహిత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నూనెపల్లె 29వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం కార్యక్రమం, మంజుల సుబ్బరాయుడు మనవరాలు జశ్విత సుదా 3వ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్, మిద్దె ఉశేని, రామకృష్ణ, జయకృష్ణ, జనార్ధన్, వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితుల సహాయార్థం ఎన్ఎండి ఫిరోజ్‌కు చెక్కును అందజేస్తున్న నాగభూపాల్‌రెడ్డి


పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

# స్వచ్ఛత పరిశుభ్రత అందరి బాధ్యత

- మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు
- యర్రగుంట్లలో మారథాన్, బండిఆత్మకూరులో సైకిల్ ర్యాలీ

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత ,పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యతని ఎంపీడీవో వాసుదేవ గుప్తా తెలిపారు. స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత పై ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులతో గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ అధికారులు తేజ, హైమావతి, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు అనంతరం విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని, ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని ఎంపిడిఓ వాసుదేవ గుప్త


బండి ఆత్మకూరు లో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడిఓ గుప్త

కోరారు.యర్రగుంట్ల గ్రామంలో విద్యార్థులు మారథాన్ ద్వారా గ్రామాలలో పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సంత జూటూరు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బాలింతలకు సీమంతం జరిపారు.గ్రీన్ అంబాసిడర్స్ కు నూతన వస్త్రాలు,పరికరాలు అందజేసి గ్రామాల పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో స్వచ్ఛత పరిశుభ్రత నిర్వహిస్తున్న గ్రీన్ అంబాసిడర్ లో ఆరోగ్యం పై బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి పిహెచ్ఎన్ మాధవి అవగాహన కల్పించారు.పార్నపల్లి


సంత జూటూరులో అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

గ్రామంలో సర్పంచ్ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రాముడు,సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలతో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో ఎంఈఓ యశోద, ఇన్చార్జి ఈఓఆర్డి నటరాజ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు అంగన్వాడి కార్యకర్తలు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ సన్నిధిలో టిడిపి నాయకులు

**ఆలూరు,మేజర్ న్యూస్ ..** ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్ తో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ ను దర్శించు కున్నారు.ఈ సందర్భంగా విజయవాడలో టీడీపీ అధినేత జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఇంచార్జ్ ల సమావేశంలో వారు పాల్గొన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ తో కలిసి విజయవాడ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.వారికి ఆలయ అర్చకులు అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఆశీస్సులు అందించారు.అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ను కూడా కలిసి ఆలూరు సమస్యలను


టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ తో వీరభద్ర గౌడ్

వివరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య సేవలు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛత యే సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందికి ఈ ఓ ఆర్ డి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ ఏఎన్ఎం ఉమామహేశ్వరమ్మ వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛత యే సేవ లో రెండవ రోజు మండల కేంద్రంలోని పెండకంటి నగర్ లో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి శానిటేషన్ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కాలువలను శుభ్రం చేసి శానిటేషన్ చేస్తున్నారని ఈ ఓ ఆర్ డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు స్కూల్ గేమ్స్ మండలస్థాయి ఎంపికకు పోటీలు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** నేడు మండలస్థాయి గేమ్స్ ఎంపికకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఓంకార్ యాదవ్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ వాలీబాల్ కోకో చెస్ మొదలగు గేమ్స్ కు పోటీలు నిర్వహిస్తున్నారని కావున మండల పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులందరూ గమనించి 9 గంటల లోపు గేమ్స్ లో పాల్గొనే విద్యార్థులతో హాజరు కావాలని తెలియజేశారు.

# మొక్కలు నాటుదాం.. గ్రామాలను పచ్చదనం చేద్దాం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** మొక్కలను నాటి గ్రామాలను పచ్చదనం చేయాలని చెరువుపల్లి గ్రామ టీడీపీ నాయకులు శరత్‌బాబు అన్నారు. బుధవారంనాడు చెరువుపల్లె గ్రామంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మల ఆదేశాల మేరకు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు శరత్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి బ్రతికించాలని ప్రతి ఒక్కరూ మొక్క నాటితే గ్రామంలో పచ్చదనం పెరుగుతుందని రాష్ట్ర మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళతామని


మొక్కలు నాటుతున్న దృశ్యం

తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లె గ్రామ టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో
# బలిజ, కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో తమకు ప్రాధాన్యత కల్పించేలా చూడాలని బలిజ, కాపు సంఘం కర్నూలు నగర పొలిటికల్ వింగ్ జేఏసీ కోరింది. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ రాయలసీమ జోన్ ఇన్‌చారి పవన్‌కుమార్, ఎమ్మిగనూరు ఇన్‌చార్జి రేఖాగౌడ్, టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఆయా నాయకులు సానుకూలంగా స్పందించి బలిజ, కాపులకు పూర్తి సహకాాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ కాపు పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు టి.ఈశ్వర్‌కుమార్‌రాయల్, గౌరవ సలహాదారు ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, మండ్లెం రవిరాయల్, మహిళా విభాగం కప్పట్రాళ్ల హేమలత, బ్రాహ్మణి, విజయలక్ష్మి, కె.దేవి, సరస్వతి, గాజులదేవి, శ్రీలక్ష్మి, జానకమ్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# వరద బాధితులకు విరాళం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు మండల పరిధిలోని హుసేనాపురం గ్రామానికి చెందిన యువత ఏర్పాటు చేసుకున్న హెచ్ పి ఎం సోల్జర్స్ ఆధ్వర్యంలో విరాళాలు 40 వేల రూపాయలు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కి జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు చెక్కు రూపంలో బుధవారం అందజేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్ పిఎం సోల్జర్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# శివసేన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షుడు షేక్‌జిలానిబాషా డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని 2వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజయ్‌గైక్వాడ్ కాబోయే దేశ నేత రాహుల్‌గాంధీ నాలు కోసి తెచ్చిన వారికి రూ.11లక్షలు బహుమతి ఇస్తానని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతరత్నంమాదిగ, నవీద్, ఎండ్లూరి లాజరస్ పాల్గొన్నారు.


ఫిర్యాదు అందజేస్తున్న దృశ్యం

## 21న ఆది చింతలముని నల్లారెడ్డి స్వాముల వారి
# దశమి మహోత్సవం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వాములవారి దశమి మహోత్సవాలను ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు.ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరు గంటలకు స్వామివారి అభిషేకం 9 గంటలకు గ్రామదేవతల పూజ మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యం సాయంత్రం 6 గంటలకు బిందెసేవ ఆకు పూజ లో ఉంటాయని అదేవిధంగా రాత్రి మండల పరిధిలోని గ్రామాలలో దేవాలయ భజన బృందాలచే అఖండ భజన ఏర్పాటు చేయడమైనదని భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్ని గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# నా పొలము నాకు ఇప్పించండి..

**- జిల్లా కలెక్టర్ ను కోరిన బాధితుడు**



తహశీల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద బోధనము గ్రామంలోని సర్వే నెంబర్ 25/2లో 1:22 ఎకరంల పొలం నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను బాధితుడు గాదే హుస్సేనయ్య జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. బాధితుడు గాదె ఉషనయ్య వివరాల మేరకు సర్వే నంబర్ 25/2లో 2.72 పొలంను వీఆర్వో వెంకటరామిరెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు అప్పటి తహసిల్దార్ ఏవి రమణమ్మ, తిరుపతి రెడ్డి మేరుగారి నిర్మల దేవి పేరు మీద ఆన్లైన్లో పొందుపరిచారన్నారు. సదరు సర్వేనెంబర్ పూర్వికులు నుండి మాకు సంక్రమించినది పొలం కు సంబంధించిన రికార్డులన్నీ ఇచ్చినా కూడా వారు పేరు మీద ఆన్లైన్లో ఎక్కించి పాసుబుక్కులు ఇవ్వడం జరిగింది అన్నారు. దళితులమైన మాకు సదరు పొలమును ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్‌కు ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికుమార్ కు అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. దళితులమైన మాకు జీవనాధారం పొలము కాబట్టి సదరు పొలాన్ని మా పేరు మీద ఇచ్చి పొలాన్ని సాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# టిడిపిలో చేరిన వేంపెంట సర్పంచ్

**పాములపాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుండడంతో . వైసిపి మద్దతుతో గెలిచిన వేంపెంట గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ ఆమెతోపాటు 50 మంది వైసిపి అనుచరులు వేంపెంట నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి, ఆధ్వర్యంలో మంత్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో పసుపు కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. కేవలం నియోజకవర్గ అభివద్ధి, ప్రజాప్రయోజనాలే తనకు ముఖ్యమని, అదే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని మంత్ర శివానందరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. వేంపెంట గ్రామ అభివద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి బండమూరి వెంకటేశ్వరరావు జనార్ధన్




రెడ్డి,బాలస్వామి,ఎన్.విరమణారెడ్డి గంటరమేష్ మధు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు రికార్డులలో ఎక్కించండి

**– తహశీల్దార్ కార్యాలయంలో వాగ్వివాదం – ఆందోళనలో రైతులు**



మాట్లాడుతున్న బాధిత రైతుకుటుంబం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దహుల్తి గ్రామానికి చెందిన కుటుంబం మా భూమిని మాకు రికార్డులలో ఎక్కించాలని తహశీల్దార్‌తో వాగ్వివాదానికి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా రెవిన్యూకార్యాలయం చుట్టు తిరుగుతున్న ఏమాత్రం పట్టించుకోకుండా రెవిన్యూ అధికారులు కాలయాపన చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రైతుకుటుంబం హుల్తెన్న లక్ష్మీదేవి, సురేంద్ర, బుజ్జన్న, సిద్దలింగేశ్వరులు తెలిపిన వివరాల మేరకు, పెద్దహుల్తి గ్రామంలో సర్వే నెం.97/1సిలో మూడు ఎకరాల 70శెంట్లు విస్తీర్ణం గల పొలంలో సాగు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నామని, మా భూమిని మాకు రికార్డులలో ఎక్కించాలని రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గత 15 సంవత్సరాల నుండి మాకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కార్యాలయం చుట్టు తిరుగుతున్నా, అధికారులు మారుతున్నారేతప్ప స్పందించడం లేదని వాపోయారు. రీసర్వేలో మా పొలాన్ని రీ సర్వే జరిపి మూడు ఎకరాల 40శెంట్లు కనబరిచారని, ఇంకా మిగులు భూమి ఉన్న రికార్డులలో ఎక్కించలేదన్నారు.అధికారులు స్పందించి మా భూమి మూడు ఎకరాల 70శెంట్లు విస్తీర్ణం గల మొత్తం భూమిని రికార్డులలో ఎక్కించి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని వారు కోరారు.

# నిలిచిపోయిన మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలి

**– ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, వీరేష్లు పేర్కొన్నారు. బుధవారం రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, వైఎస్సార్సిపి నాయకులు దేవదాస్, బిఎస్పీ అధ్యక్షులు ఫయాజ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సత్యన్న, జైభీమ్ నాయకులు గిరిజన, బీసీ సంఘం నాయకులు దస్తగిరి నాయుడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, వైఎస్సార్సియు జిల్లా ప్రధాన్ కార్యదర్శి లింగప్పలు మాట్లాడుతూ, విద్యను హక్కుగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ఆదోనిలో అర్థాంతరంగా నిలిచిపోయిన మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పర్చాలన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య, విద్య ప్రైవేటీకరణ ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఎంసికి వ్రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు పర్చాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

# 20 వ తేదీన మండలస్థాయి ఆటల పోటీలు

**అవుకుమేజర్,న్యూస్:** నంద్యాల జిల్లా అవుకు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవుకు నందు మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంస్థాయి ఎంపికలు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్ – 14 మరియు అండర్ – 17 విభాగంలో బాల, బాలికలకు ఈ నెల 20వ తేదీన అనగా శుక్రవారంనాడు పోటీలు జరుగుతాయని ఈ నిర్వహణ ఎం.ఈ.వొ శ్రీధర్‌రావు మరియు వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో ఎంపికలు జరుగుతాయని క్రింది క్రీడాంశాల్లో అనగా కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, యోగ, స్పోర్ట్స్ క్రీడల్లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిభావంతులైన క్రీడాకారులను నియోజకవర్గస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.



## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి..



**జెడ్పీటీసీ..అర్ బీ. చంద్ర శేఖర్ రెడ్డి..**

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదీ ననూతనంగానిర్మించిన గ్రంథాలయం ఆవిష్కరన శిలా ఫలకంలో గ్రంథాలయ అధికారులు ప్రోటో కాల్ పాటించలేదని జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నాడు పత్రిక విలేకర్లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవన శిలాఫలకానికి గడివేముల ఎంపీటీసీ వంగాల మహేశ్వర్ రెడ్డి పేరును చేర్చకుండా శిలాఫలకాన్ని ఆవిష్కరించారని దీనిపై గ్రంథాలయ జిల్లా అధికారికి ఫిర్యాదు చేస్తే స్పందించలేదని, పంచాయతీరాజ్ ఈ.ఈ కు సంప్రదిస్తే రెండు మూడు రోజులలో తప్పును సరిదిద్దుతామని చెప్పి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీ పరంగా కాకుండా హోదానిబట్టి ,ప్రజలు ఇచ్చిన తీర్పును బట్టి వారిని ప్రోటకాల్ ప్రకారంగా ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించడం, శిలాఫలకాలలో పేర్లు చేర్చడం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్బి చంద్ర శేఖర్ రెడ్డి. ఎంపీటీసీ వంగాల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతి తెదేపాతోనే సాధ్యం..

**నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున..**



**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** బీసీల అభ్యున్నతి తెదేపాతోనే సాధ్యమని నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున అన్నారు.ఆమేరకు బుధవారం పట్టణంలోని స్థానిక బీసీ సెల్ కార్యాలయంలో మల్లికార్జున మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ పునఃవ్యవస్థీ కరణ చేయపట్టాలని సీఎంచంద్రబాబు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ స్టడీ సర్కిల్లబలోపేతానికి 10కోట్లు మంజూరు చేయడం, అసంపూర్తిగా ఉన్న బీసీ భవనాలతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో బీసీ భవన్‌ల నిర్మాణాలకు నిర్ణయం తీసుకోవ డం, గత ప్రభుత్వంలోని110 కోట్ల డైట్ బకాయిలు విడుదల,ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరణ లాంటి నిర్ణయాలతో బీసీల సంక్షేమానికి తెదేపా కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది అని ఆయన అన్నారు.

## ఘనంగా కోట్ల జన్మదిన వేడుకలు..





**డోన్ మేజర్ న్యూస్ :** డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి వేడుకలు బుధవారం డోన్ పట్టణంలో ఘనంగా జరిగాయి.స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ బీజేపీ జనసేన శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు లక్క సాగరం లక్ష్మి రెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు వలసల రామకృష్ణ, నాగేశ్వరరావు యాదవ్, శేషిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ టి.ఈ. కేషన్న గౌడ్,టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్,బీజేపీ నాయకులు వడ్డే మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య అభివృద్ధి డీ-మ్యాక్స్‌తోనే సాధ్యం

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్ న్యూస్ :** తమ సమగ్ర వాణిజ్య అభివృద్ధి డీ–మ్యాక్స్‌తోనే సాధ్యమవుతుందని..అందుకు అనుగుణంగా మరో సరికొత్త క్యాబ్– ఛాసిస్ వేరియంట్ ను చేర్చినట్లు ఇసుజు మోటార్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో పేర్కొన్నారు. డీ– మ్యాక్స్ 1.7 క్యాబ్– ఛాసిస్ ఎస్ డిటీవేరియంట్ లోడ్–బాడి కాన్ఫి గూరేషన్ పెంచేందుకు అనుకూలంగా అందించే ఒక ఖచ్చితమైన ఎంపిక అని కిషిమోటో అన్నారు. సరికొత్త క్యాబ్– ఛాసిస్ వేరియంట్ ప్రారంభంతో..మేము తమ వినియోగదారులు ఎంచుకునేందుకు వివిధ వ్యాపారాల అవతాల కొరకు ఒక సమగ్ర ఉత్పత్తి ఎంపికను అందిస్తున్నామని ఆయన తెలిపారు. పెరుగుతున్న రవాణా అవసరాల నేపథ్యంలో పనితీరును అందించే విశ్వసనీయమైన వాహనం కోసం ఎదురు చూసే లాంటివారికి డీ మ్యాక్స్ 1.7 ఛాసిస్ అనుకూలమైన వాహనంగా కిషిమోటో పేర్కొన్నారు.త్వరగానే వాహనాలు అందిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 1800 4199 188 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదిస్తే మరింత సమాచారం పొందే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

## పొలాలలో పండ్ల మొక్కలు నాటుకొని లాభాలు పొందండి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పంట పొలాల్లో చిన్న సన్నకారు రైతులు పండ్ల మొక్కలు నాటుకొని వాటి ద్వారా మంచి లాభాలు పొందవచ్చుని ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల తుమ్మలూరు జూటూరు వేంపెంట గ్రామాల రైతులకు నిమ్మ మామిడి కొబ్బరి మొక్కలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ విమలమ్మ ఈఓఆర్‌డి గంగాధర్ రైతులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి

**మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు**



**గడివేముల మేజర్ న్యూస్:** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని మరియు ముఖ్యంగా మనం నివసించే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎస్సీ రఫిక్, సుదర్శన్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి అన్నారు. బిలకలగూడురు గ్రామంలో అన్ని శాఖల అధికారులతో పంచాయతీ కార్యదర్శి షబానా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్డుపై వెయ్యకుండా డస్ట్ బిన్లను ఉపయోగించుకొని అందులో వేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద మురికి నీరు నిల్వ ఉంచకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు. మనం నివసించే పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలకు దూరంగా ఉంటామని అన్నారు. గ్రామంలోని పలుచోట్ల అన్ని శాఖ ఇబ్బందులతో పరిశుద్ధ కార్మికులతో పరిసరాలను శుభ్రం చేశామని తెలిపారు.

## అహెూబిలం పారువేట ఉత్సవాలకు యునెస్కో గుర్తింపునివ్వండి

**పర్యాటక శాఖ మంత్రికి విన్నవించిన ఇంటాచ్ ప్రతినిధులు**



మంత్రి కందుల దుర్గేష్ కు మెమొంటో అందజేస్తున్న ఇంటాచ్ ప్రతినిధులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలంలో ప్రతి ఏటా జరిగే పారువేట ఉత్సవాలకు యునెస్కో గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని యువజన వ్యవహారాలు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు నంద్యాల ఇంటాచ్ తరపున కన్వీనర్ శివకుమార్, అదనపు కో కన్వీనర్ సేతురామన్ లు వినతి పత్రాన్ని అందజేశారు. పారువేట ఉత్సవం యొక్క ప్రాధాన్యతనుఆయనకు వివరించడంతోపాటు ఆళ్లగడ్డశాసనసభ్యులు భూమా అఖిలప్రియ, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి ఇచ్చిన సిఫార్సు లేఖలను జతపరిచి మంత్రికి ఇవ్వడం జరిగింది. వారి విన్నపాన్ని విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు.

## స్వచ్ఛతా హి సేవాలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దబోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతా హిసేవార్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీని గ్రామ సర్పం చ్ శివమ్మ ప్రారంభించారు. ఈ ర్యాలీ గ్రామంలోని పలు కాలనీల గుండా పరిశుభ్రత పై ప్లే కార్డులతో నినాదాలు చేస్తూ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కాత్యాయిని, పంచాయితీ కార్యదర్శి సబియా,పీడీ ఆశాజ్యోతి, విఆర్ఓ వెంకట్రామిరెడ్డి,సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## గోకులం షెడ్డు రాయితీలు విడుదల కోసం జిల్లా కలెక్టర్ కు వినతి



**డోన్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ను కలిసిన కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి, రైతులు పశువులను సంరక్షణ కోసం ఎంతగానో ఉపయోగ పడే షెడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రాయితీ లతో రైతులను ప్రోత్సహిస్తే గత వైసీపీ ప్రభుత్వం వాటిని రైతులకు దక్కకుండ మోసం చేసింది అనిఅన్నారు.ఉమ్మడి కర్నూలుజిల్లా వ్యాప్తంగా 2019సంవసరం నుండి షెడ్లు నిర్మించి వాటి రాయితీలకోసం 6సంవత్సరాలనుండి నిరీక్ష ణతో ఉన్నారు.కావున వెంటనే రైతులకు వారి నిధులు విడుదల చేయాలి అని కోరడమైనది .ఈ కార్యక్రమం లో నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ సింగం సోమశేఖర్ రెడ్డి, మరియు బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవ్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని పట్టణంలోని జోగి కాలనీలో మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ చెట్లను విచ్చ లవిడిగా నరికి వేయడం వల్ల కాలుష్యం పెరిగిపోయి జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందన్నారు.మొక్కలు నాటి పెంచడం అనేది ప్రతి ఒక్క రూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. విలువైన మొక్కలు పరిరక్షించకపోతేమానవ మనుగడే లేదని హెచ్చరించారు. అందువలన ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ డిఈఈ మనోహర్ రెడ్డి, ఏఈలు మదన్, శరత్, మున్సిపల్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కమిషనర్, తదితరులు

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.14 లక్షల పంపిణీ..

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామములో రైతులు ఆత్మహత్య చేసుకున్న రెండు కుటుంబాలకు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కెఈ.శ్యామ్ కుమార్ ఆదేశాలతో బాధిత కుటుంబాలకు 14 లక్షల మెగాచెక్ ను పుల్లగుమ్మి గ్రామములోని రైతు సేవా కేంద్రములో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు అందజేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తెలిపారు. వడ్డే వెంకటేశ్వరమ్మ, చాకలి లక్ష్మీదేవి కుటుంబాలకు ఒక్కొక్కరికి 7 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ 14 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు.బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం రైతుల సంక్షేమములో అన్నీ విధాల



ఆదుకుంటుందని కావున క్షణికావేశములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని మండల టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లి సుబ్బారాయుడు అన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బుతో పిల్లలను బాగా చదివించుకొవాలని గ్రామ వైసిపి నాయకుడు పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు తమ కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకొని త్వరగా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించిన పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె ఈ, శ్యామ్ కుమార్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఎల్లకృష్ణ,పంచాయతీ కార్యదర్శి రహమతుల్లా, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, టిడిపి మండల అధ్యక్షులు టి. బలరాం గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు నర్సింగ్ కాంతారెడ్డి, రమా కాంత రెడ్డి, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, రత్నపల్లి కృష్ణా రెడ్డి, నర్సాపురం రాజేశ్వర్ రెడ్డి, రత్నపల్లి ఆనంద్ , వెల్దుర్తి వీరభద్రుడు, పుల్లగుమ్మి వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర గౌడ్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు బాంధవుడు కోట్ల జన్మదిన వేడుకలు

**కోట్ల జన్మదినాన అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ..**



**ప్యాపిలి మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడు అయిన డోన్ శాసన సభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రం ప్యాపిలి లో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం వద్ద టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు లక్క సాగరం లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజానారాయణ మూర్తి, గడ్డం అంకిరెడ్డి, తొప్పెల శ్రీనివాసులు, ఖాజాపిర, లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షులు నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రాం మోహన్ యాదవ్, ఆర్. ఇ.నాగరాజు, చల్లా వీరాంజనేయులు, కొంగనపల్లి మధు, గండికోట పెద్ద రామాంజనేయులు,మెట్టుపల్లి సుదర్శన్, తుగ్గలి ప్రమోద్ కుమార్ రెడ్డి, గుడిపాడు వెంకటరెడ్డి, గార్లదిన్నె సుధాకర్,చల్లాఅను దీప్, ప్రిన్సిపల్ మధు, కోదండరామయ్య యాదవ్,ఆర్. కిట్టు. కడితం ప్రతాపరెడ్డి, ఎస్కేవలి, పోదొడ్డి పుల్లారెడ్డి, నారాయణ, శ్రీకాంత్ నాయుడు, చిన్న పూజర్ల రమేష్ గౌడ్, బ్యాంక్ శీను, వార్డు మెంబెర్ వెంకటేష్, రమేష్, పుల్లయ్య, పెద్దపాయి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పశు వైద్య సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆళ్లగడ్డ డివిజన్ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డీవి రమణయ్య కోరారు.చాగలమర్రి పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వార్షిక తనిఖీల్లో భాగంగా వివధ రికార్డులను,ఆన్‌లైన్ నమోదులను,నిర్వహణ,సేవలను పరిశీలించి టీకాల కార్యక్రమాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన



రికార్డులను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్

మాట్లాడుతూ మండలం లోని చాగలమర్రి, మద్దూరు పశువైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని,నూతన భవనాల నిర్మాణాలకై ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్తామన్నారు.డివిజన్ పరధిలోని 17 మండలాలకు 325 మినీ గోకులాలు మంజూరయ్యాయని,వీటికి 600 మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు.పశువుల దాణా 75 మెట్రిక్ టన్నులు వచ్చిందని,దాణా కావలసిన వారు ధరఖాస్తు చేసుకుంటే రెండవ విడత పంపిణీ కి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు.గడ్డి కత్తిరించే యంత్రాలు పది వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏడి వరప్రసాద్, మండల పశువైద్యాధికారి సాయిబాబా,సిబ్బంది కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోపాటు డాక్టర్ సూచనలు తప్పని సరి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** గర్భవతులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతోపాటు డాక్టర్ సూచనలు కచ్చితంగా పాటించడం వల్ల సుఖమైన ప్రసవం, రక్తహీనత దూరం చేసుకోవచ్చునని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగవల్లి అన్నారు. మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్‌లో పౌష్టిక ఆహారం మాసోత్సవ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ మంగవల్లి, ఇన్‌చార్జి ఎంపీడీవో నూర్జహా, ప్రాథమిక వైద్యాధికారి గంగాధర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుసుకోవాలంటే గర్భవతి 12 కేజీలు అదనపు బరువు పెరిగితే గర్భవతి ఆరోగ్యంగా పెరిగినట్లని వారన్నారు. గర్భవతులు రక్తహీనత గురించి వారికి గర్భవతులకు, బాలింతలకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే బాల సంజీవిని, పౌష్టిక ఆహారం, ఆకు కూరలు, పండ్లు, మంచి విటమిన్స్ ఉండే ఆహారం తీసుకోవడం వల్ల గర్భవతులకు, బాలింతలకు రక్తం వృద్ధి చెందడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల అందులో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా పుడుతుందన్నారు. గర్భవతి కచ్చితంగా రోజుకు 3 గంటలు విశ్రాంతి తీసుకోవాలన్నారు. అనంతరం బాలింతలకు సిడిపిఓ మంగవల్లి ఆధ్వర్యంలో బాలింతలకు సీమంతం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ రాముడు, వెలుగు సిసిలు గాంధీ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, సురేఖ, సునీత, గురుదేవి, గర్భవతులు, మహిళలు పాల్గొన్నారు.



**ఎంపీడీవో ఆధ్వర్యంలో**

## స్వచ్ఛతే సేవ కార్యక్రమం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో గోపికృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో గోపికృష్ణ గ్రీన్ అంబాసిడర్లకు మెడికల్ కిట్లను అందించారు. శుభ్రం చేసే సమయంలో తీసుకోవలసినజాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్లతో రహదారులు శానిటైజింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి గంగాధర్ పంచాయతీ కార్యదర్శి తిప్పన్న అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## – కలెక్టర్ రాజకుమారి


చిన్నపిల్లల ఊయలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శిశు గృహంలోని పిల్లల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని పొన్నాపురం కాలనీలోని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరాశ్రయులైన పిల్లల సంరక్షణకు ఏర్పాటు చేసిన శిశు కేంద్రంలోని పిల్లలను ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణం కల్పించేలా పెంచాలన్నారు. కేంద్రంలో ఉన్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన్‌స్టాప్ సెంటర్, శిశు గృహ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు కల్పిస్తు్న వసతుల గురించి కార్యాలయం సూపరింటెండెంట్ శమంతకమణి, జిల్లాల బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిలను అడిగి తెలుసుకున్నారు. శిశు గృహంలో పిల్లలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.


మెనూ చార్ట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# ట్రాఫిక్ పోలీసుల సంరక్షణ చర్యలు తీసుకుంటున్నాం

## – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



ట్రాఫిక్ మొబైల్స్ వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ పోలీసుల సంరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. బుధవారం నగరంలోని కొండారెడ్డిబురుజు దగ్గర ట్రాఫిక్ పోలీసులకు పోలీసు సైరన్లు, రేడియం జాకెట్లను అందజేశారు. అనంతరం ట్రాఫిక్ మొబైల్స్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్‌లో పొగ కాలుష్యంలో విధులు నిర్వహించే వారికి గొంతు ఇన్‌ఫెక్షన్లు రాకుండా ప్రతి ఒక్కరికి 1కేజీ బెల్లం కూడా అందించామన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రెండు నెలల నుంచి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, 1వ పట్టణ సీఐ రామయ్యనాయుడు, ఆదోని వన్‌టౌన్‌సీఐ శ్రీరామ్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ అహ్మద్‌హుసేన్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.




# ఎల్లార్తి దర్గాలో హుండీల లెక్కింపు

- హుండీల ఆదాయం రూ.8లక్షల 87 వేలు
- వచ్చిన ఆదాయాన్ని దర్గాల అభివృద్ధికి ఉపయోగించాలి


హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి, హజరత్ షాషావలి తాతల దర్గాలో బుధవారం వక్ఫ్‌బోర్డు శాఖా అధికారులు హుండీలు లెక్కించారు. రెండు దర్గాలకు సంబంధించిన హుండీలను జిల్లా మైనార్టీ వెల్ఫర్ అధికారిణి షబానా పర్వీన్, వక్ఫ్‌బోర్డు జిల్లా ఇన్స్‌ఫెక్టర్ సుహేల్, దర్గా ఈఒ ఇమ్రాన్ సమీక్షంలో నిర్వహించారు. ఈ నెల తాతల ఉరసు ఉత్సవాలు జరగుతున్న సందర్భంగా హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయాన్ని రూ. 8ల క్షల 87 వేలుగా అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా తాతల హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దర్గాల అభివృద్ధికి ఉపయోగించాలని గ్రామస్తులు, టీడీపీ నాయకులు కోరారు. తాతల దర్గాలకు వేలాదిగా భక్తులు వస్తారని భక్తుల సౌకర్యార్థకంగా వసతి సత్రాలు నిర్మాణాలు చేపట్టాలని, మరగుదోడ్లు, స్నానాల గదులు, మంచినీటి సౌకర్యం కల్పించాలని వక్ఫ్‌బోర్డు అధికారులను కోరుతున్నారు.

# పతకం ప్రకారమే యువకుడిని హత్య చేశారు : డీఎస్పీ

## – యువకుడి హత్యకేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పతకం ప్రకారమే యువకుడిని హత్యచేసి కాల్వలో పడేసినట్లు ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్ బాబులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని కరివేన గ్రామానికి చెందిన బోయ నరసింహ కుమారుడు మధుసురేష్ అలియాస్ బోయ మధుసుధాకర్(26) ఈనెల 4వ తేదిన పాములపాడు మండల పోలీసు స్టేషన్‌లో తప్పిపోయినట్లుగా ఫిర్యాదు చేయడం జరిగిందని, తండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు నెల 31వ తేదిన ఇంటి నుంచి రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్ళిన బోయ మధుసుధాకర్ కనిపించలేదనే ఫిర్యాదుతో దర్యాప్తును చేస్తుండగా పాములపాడు మండల భానుముక్కల గ్రామ సమీపంలోని ఈదుల వాగులో బట్టలు లేకుండా శవమై తేలాడు. శరీరంపై ఉన్న గుర్తులను బట్టి, పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం చనిపోయింది మధుసుధాకరే అని, హత్యగావించబడ్డానని నిర్ధారించడం జరిగిందన్నారు. దీంతో దర్యాప్తును ముమ్మరం చేయడం జరిగిందన్నారు. కరివేన గ్రామానికి చెందిన అనుమాతిలైన బరిగెల సంసోన్, సురేష్‌లను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. అయితే సంసోన్ భార్యను ఇష్టం లేకున్నా తరచు ఫోన్ చేస్తు విసిగించేవాడని, విషయం తెలిసి మందలించినా మధుసుధాకర్ వినకపోయవడంతో సంసోన్ తన తమ్ముడు రాజేష్‌తో కలిసి పతకం ప్రకారం చేనువద్దకు తీసుకెళ్ళి బట్టలు తీసేసి బండరాయితో కొట్టిచప్పినట్లు విచారణలో తేలిందన్నారు. మధుసుధాకర్ హత్యకేసులో ముద్దాయిలైన సంసోన్, రాజేష్‌లు హత్యమేమే చేశామని విఆర్ఓ శంకర్ రెడ్డి వద్ద లొంగిపోవడంతో బుధవారం మధ్యాహ్నం రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్ బాబులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిపై హత్యకేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చడం జరిగిందని తెలిపారు. హత్యకేసును ఎంతో చాకచక్యంతో చేధించిన రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డిని, పాములపాడు ఎస్ఐ సురేష్ బాబులు, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.


ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశ పెట్టిన డిఎస్పీ రామాంజి నాయక్


బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# ఘనంగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు సిబి.ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీడీపీ కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ హాజరయ్యారు. అనంతరం కేక్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజుయాదవ్, సుధాకర్‌రెడ్డి, ఆకెపోగు వెంకటస్వామి, ధరూర్‌జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, రెడ్డిపోగు బజారన్న, షేక్షావలి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన కమిషనర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషను బుధవారం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రవీంద్రకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న కమిషనర్

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## – ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు


స్ప్రే చేస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వారు దోమల నివారణకు పిచికారి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వలన డెంగ్యూ, చికున్ గున్యా, తదితర వ్యాధులు వస్తాయని, తగిన జాగ్రత్తలను పాటించాలన్నారు. కార్మికులు కాల్వలను, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బత్తిన లోక్‌నాథ్, సర్పంచు కొమ్ము దీపిక, ఈఓ నర్సింహులు, ఇంచార్జీ ఈఓఆర్‌డి మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఆటల పోటీలను మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతోనూ జీవితంలో ఉన్నత స్థానాలను అందుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ సరోజ, సర్పంచ్ హనుమక్క, మాజీ సర్పంచ్ శేఖర్, మహానంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం